క్లుప్తంగా...

రేపు రెడ్డి సమ్మేళనం

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డీలంతా ఐక్యంగా ఉండటంతో పాటు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో గురువారం సాయంత్రం పంచవటీ కాలనీ కమ్యూనిటీహాల్‌లో సమ్మేళనం నిర్వహిస్తున్నామని ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సమ్మేళనంలో మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డీలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కార్పొరేటర్ పర్యటన

రాజేంద్రనగర్: డివిజన్‌లో భారీవర్షాల కారణంగా కలిగిన ఇబ్బందులను పరిష్కరించేందుకు కార్పొరేటర్ అర్చనాజయప్రకాష్ అధికారులతో కలిసి పర్యటించారు. బుద్వేల్‌లో ఏర్పడిన గుంతలను ఆమె పూడ్చి వేయించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు, సిబ్బందితో కలిసి సమస్యను పరిష్కరించారు. డీఈ, ఏఈ, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సుచిత్రకు ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు



అవార్డును అందుకున్న శాస్త్రవేత్త సుచిత్ర

ఏజీవర్సిటీ: కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఫల పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ సుచిత్ర ఉత్తమ శాస్త్రవేత్తగా అవార్డును అందుకున్నారు. వివిధ రకాల పండ్లలలో చేస్తున్న పరిశోధనలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ శాస్త్రవేత్తగా అవార్డును అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా సీనియర్ శాస్త్రవేత్త ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

బీజేపీ టికెట్‌కోసం దరఖాస్తు



దరఖాస్తు చేసుకుంటున్న రాచూరి రాజశేఖర్

అత్తాపూర్: బీజేపీ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని బీజేపీ సీనియర్ నాయకులు రాచూరి రాజశేఖర్ దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అత్తాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన తనకు అవకాశం కల్పించాలన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో గెలుపే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు ప్రదానం

మైలార్‌దేవ్‌పల్లి: విద్యార్థుల బంగారు భవిష్యత్తు అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గణేష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్.టీ.జాన్‌సన్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేశారు. ఉత్తమ విద్యను అందిస్తున్న వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు.



అవార్డు అందుకుంటున్న ఎన్.జీ.జాన్‌సన్



మణికొండ హరివిల్లు సర్కిల్‌లో..



పంచవటీ కాలనీ ప్రవేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

భారీ వర్షం.. అతలాకుతలం

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో భారీ వర్షం కారణంగా రోడ్లని జలమయం అయ్యాయి. సోమవారం రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షం దాటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారులు, బస్తీలు, కాలనీలు, విద్యుత్ సబ్‌స్టేషన్ సహా అపార్టుమెంట్స్ సెల్లార్‌లో వరదనీరు చేరింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి పడగా..విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనంతరం అధికారులు మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ట్రాఫిక్‌తో వాహనదారులు ఇబ్బంది పడగా.. ట్రాఫిక్ పోలీసులు దారిమళ్లింపు చర్యలు చేపట్టి క్రమబద్ధీకరించారు. – రాజేంద్రనగర్ జోన్ బృందం



వరద నీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, కమిషనర్ శరత్‌చంద్ర



వరద నీటిలో సాయం చేస్తున్న పోలీసు అధికారులు



సెక్రటేరియట్ కాలనీలో ఉధృతంగా ప్రవహిస్తున్న పందెన్‌వాగు



నిలిచిపోయిన రాకపోకలు



సబ్‌స్టేషన్‌లో వరద నీటిని తొలగిస్తున్న సిబ్బంది



సహాయక చర్యల్లో డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి



మంచిరేవులలో వ్యర్థాలను తొలగింపజేస్తున్న దృశ్యం



మణికొండ గ్రామంలో..



ఫిబెల్‌సిటీ ప్రాంతంలో పర్యటిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

కిక్‌బాక్సింగ్ టైటిల్ బెల్టుల ప్రదానోత్సవం



ప్రదానోత్సవంలో పాల్గొన్న బాక్సర్లు, నిర్వాహకులు

మైలార్‌దేవ్‌పల్లి: యువత తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఉత్తమ శిక్షణ తీసుకుని పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని హెచ్‌డీకేఏ అధ్యక్షుడు నవీన్‌కుమార్ అన్నారు. ఓపెన్ సీనియర్స్ తెలంగాణ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో మహవీర్ కిక్ బాక్సింగ్ బాక్సర్లు టైటిల్ దక్కించుకున్నారు. నగరంలోని ఎల్‌బీనగర్‌లో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాక్సర్లకు టైటిల్ బెల్టులను ప్రదానం చేశారు. హెచ్‌డీకేఏ అధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కిషోర్, చీఫ్ ఆర్గనైజర్ మనీష్‌కుమార్, ఆర్గనైజర్ సంతోష్‌యాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. హెచ్‌డీకేఏ అధ్యక్షుడు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చన్నారు. తమ లక్ష్యాలు ఎంత ఉన్నతంగా ఉంటే అంతే ఎత్తుకు ఎదుగుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ చాంపియన్ షిప్–2023లో మహవీర్ కిక్‌బాక్సింగ్ టైటిల్ బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయన్నారు. బాక్సర్లను ప్రోత్సహించేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా

శంషాబాద్: సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నా రెండోరోజుకు చేరింది. మంగళవారం మండల వనరుల కేంద్రం వద్ద వారు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజీజ్ మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా చాకిరి చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. గతంలో హామీ ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించి డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. సంపత్, సాయి, మజూర్, పద్మ, నాగమణి తదితరులున్నారు.

బీజేపీ నేతలపై విమర్శలు సరికాదు

శంషాబాద్: బీఆర్ఎస్ నేతలు ప్రత్యర్థి పార్టీ నేతలపై విమర్శలు మానుకుని వాస్తవాలను గుర్తించాలని బీజేవైఎం మండల దళిత మోర్చా నాయకుడు జనార్దన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్‌ను బీఆర్ఎస్‌నేత, సుల్తాన్‌పల్లి గ్రామ సర్పంచ్ ఇస్తారి విమర్శించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పక్కదారి పడుతున్నది వాస్తవమా.. కాదా.. ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ నేతలకు వర్తిస్తున్న దానిపై పోరాటం చేస్తున్న బీజేపీనేతను విమర్శించడం సరికాదన్నారు. బీజేవైఎం నేతలు నర్సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా.. తప్పిన ప్రమాదం

శంషాబాద్ రూరల్: అతివేగంగా వచ్చిన ఓ లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన తొండుపల్లి వద్ద జరిగింది. వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనంతపురానికి చెందిన కె.అశోక్ కుమార్ కారులో తన అక్కతో కలిసి ఈనెల 3న హైదరాబాద్ బయలుదేరాడు. అదేరోజు రాత్రి మార్గ మధ్యలో తొండుపల్లి సమీపంలో అతివేగంగా వచ్చిన ఓ లారీ కారుపై బోల్తాపడింది. ప్రమాదంలో కారు ధ్వంసం కాగా.. ప్రయాణిస్తున్న ఇద్దరు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లపై నిల్వ ఉండకుండా చర్యలు

అత్తాపూర్: అధికారులు రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొంద్ర సంగీతాగౌరీశంకర్ అన్నారు. డివిజన్ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లపై వరదనీరు నిలిచిపోయింది. నందిమస్లాయిగూడ, హుడాకాలనీకి వెళ్లే ప్రధాన రహదారి జలమయంగా మారడంతో ఆమె పరిశీలించారు. వెంటనే అధికారులతో మాట్లాడి వరదనీటి తొలగింపు పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టామన్నారు. రోడ్లపై వరదనీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, వీరారెడ్డి, జలమండలి సివరేజ్ బోర్డు సిబ్బంది చెన్నయ్య తదితరులున్నారు.



నందిముస్లాయిగూడ రోడ్డుపై నిలిచిన వరద నీటిని తొలగిస్తున్న సిబ్బంది

‘ఆరోగ్య రథం’ అభినందనీయం



ఆరోగ్య రథాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: పేద ప్రజల ఆరోగ్యం కోసం తోకల ఆరోగ్య రథాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. ఆయుష్మాన్ భారత్ స్ఫూర్తితో ఆయుష్మాన్ రాజేంద్రనగర్‌లో భాగంగా మంగళవారం బొంగులూరు గేట్ జంగారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన తోకల ఆరోగ్య రథాన్ని కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య రథాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యం ఖరీదు అయిపోయిందని, పేదలు వైద్యం చేయించుకునే పరిస్థితులు లేవన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే అది ధనవంతులకే సాధ్యమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రధాని జన్ ఆరోగ్య యోజనలో భాగంగా ఎన్నో కార్యక్రమాలు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. ఆరోగ్య భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. బీపీ, షుగర్ వ్యాధులను అజాగ్రత్త చేయొద్దని సూచించారు. మాజీ ఎంపీ బుర్ర నర్సయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌రాజ్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి కొమురయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య, డివిజన్ ప్రెసిడెంట్ అడికే జనార్దన్, సర్పంచ్ చంద్రయ్య, మండల ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, బండ్లగూడ మున్సిపల్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌స్వామి, ప్రశాంత్, శ్రీకాంత్‌ముదిరాజ్, శివగౌడ్, మల్లికార్జున్, డాక్టర్లు, వైద్యులు సమతా, సంతోష్, దీపక్‌శర్మ, పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, లవ్‌రెడ్డి, చిన్న, శ్రీకాంత్‌రెడ్డి, ఎన్ను శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, చేవెళ్ల నవీన్, రాజిరెడ్డి, నందు, సంతుగౌడ్, శరణమ్మ, భాగ్య, అండాలు, లక్ష్మి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

హిమాయత్‌సాగర్‌కు జలకళ

బండ్లగూడ: ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్‌సాగర్‌కు వరదనీరు భారీగా వచ్చి చేరుతోంది. దీంతో సాగర్ కట్ట పూర్తిస్థాయి మట్టానికి చేరుకుంది. హిమాయత్‌సాగర్ చెరువు వరద నీటితో నిండుకుండలా మారింది. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50 అడుగులు కాగా ప్రస్తుతం 1763.50 అడుగులుగా ఉంది. దీంతో అధికారులు సాగర్ 6 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి వరద నీటిని దిగువకు వదిలేస్తున్నారు. ఇన్‌ఫ్లో 4000 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 4120 క్యూసెక్కులుగా ఉందని అధికారులు తెలిపారు. భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

హిమాయత్‌సాగర్‌ను సందర్శించిన కమిషనర్..

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర మంగళవారం హిమాయత్‌సాగర్ చెరువును సందర్శించారు.

పరివాహక ప్రాంతాల్లో పోలీసుల పర్యటన...



హిమాయత్‌సాగర్‌ను సందర్శిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

హిమాయత్‌సాగర్ వరద గేట్లను ఎత్తడంతో పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్–17, టీఎస్‌పీఏ జంక్షన్, హిమాయత్‌సాగర్ తదితర ప్రాంతాల్లో రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, ఏసీపీ గంగాధర్, ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబులు సందర్శించారు. ప్రజలు హిమాయత్‌సాగర్ సర్వీస్ రోడ్డును ఉపయోగించవద్దన్నారు. వరద గేట్లను ఎత్తడంతో ఈ దారిగుండా ప్రజలు ఎవరు ప్రయాణించవద్దని, ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలన్నారు.



ఏజీవర్సిటీలో ఉపాధ్యాయ దినోత్సవం



కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం

ఏజీవర్సిటీ: కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వవిద్యాలయంలో విద్యార్థులందరూ కలిసి తమ గురువులకు పలు క్రీడాపోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ చీనానాయక్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉన్నతిని తమ ఉన్నతిగా భావించి అందరికీ సమానంగా విద్యాబుద్ధులు చేర్పించి విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. ఆట, పాటల పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు విద్యార్థులు బహుమతులు అందజేశారు. డాక్టర్ అశ్వనీ కుమార్, నిరోషా, మమత, నాగహర్షిత, జెన్ని, మానస, శ్రీరాములు, శ్రీధర్‌రెడ్డి, శ్రీనాథ్, తిరుపతయ్య, ప్రవళ్లిక విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి వరదనీరు

మైలార్‌దేవ్‌పల్లి: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. కార్యాలయంలోకి వెళ్లేందుకు సైతం వీలు లేకుండా రెండు అడుగుల మేర వర్షం నీరు నిలిచిపోయింది. దీంతో అధికారులు, సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అభివృద్ధి పనుల కారణంగా మట్టిని పోయడంతో వరద నీరు వెళ్లేందుకు దారిలేక విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేసి ఉదయం జేసీబీ, సిబ్బంది సహకారంతో సబ్‌స్టేషన్‌లో చేరిన వరద నీటిని అధికారులు తొలగింపజేశారు.